వచ్చింది మాఆవిడకు మేమిచ్చే విందుసంతనూ పాడుచేసిన తనకుక్కమీదను, అది తనవెంటతీసికొనివచ్చిన దానియిద్దరి స్నేహితుల మీదను. వెంటనే పీటమీదనుంచిలేచి, పేపబెత్తంతీసి గబగబా ఆకుక్కవెంట పరుగెత్తుకొని వెళ్ళి మాకుక్కను బాదమోదింది. దానిస్నేహితులనుమాత్రం ఏమీఅనలేదు అలాగెందుకు చేసావని నేనడిగితే మనవస్తువు మంచిది కాకపోయినప్పుడు, ఇతర్లని ఎందుకు నిందించడం? శిక్షించడమూను? అని అంది.

మారుచటి రోజునుంచి ఆకుక్క మాయింటికివస్తే, బాదమోది, అవతలకిగెంటి సంగతంతా చూచి "అదేమిటని" నేనడిగితే "వెధవకుక్కమంచిదికాదు. తినివుండలేక వెధవపనులన్నీ చేస్తోంది. యిది మనయింట్లో వుండడానికితగదు" అని అంది.

"నేనుచెప్పినప్పుడు విన్నావుకావు. జాతితక్కువ వాట్లని, మనుష్యులనైతేనేమి జంతువులనైతేనేమి, తీసికొనివచ్చి, ఆదరణచూపితే, అనహ్యంపనులు చెయ్యడమే కాకుండా వాళ్ళనిపోషించే వాళ్ళకు కీడుకలిగించాలని, నష్టాలుకలుగజేయాలనే తలుస్తాయి. కనుక జాతితక్కువవాట్లని చేరతియ్యరాదు. తెలిసిందా?" అనిఅన్నా.

"ఇప్పుడు బాగాతెలిసింది లెండి." అని అంది.

"మంచిజాతైనకుక్క మాస్నేహితుని వద్ద వుంది అది పిల్లలని పెట్టాక ఒకపిల్లని తీసికొని వస్తానులే. దాన్ని పెంచుకొందాం."

"ఒద్దుబాబూ! దీనితో పడ్డాం చిక్కులన్నీ, ఇంకా దానితో పడ్డం తరువాయుందా? అక్కర్లేదు. కుక్కా వద్దు. పిల్లీవద్దు. ఏదో వినోదినీ, చిత్రగుప్త, నెరజాణ లాంటి పత్రికలు కొంటే, మీరుఆఫీసుకు వెళ్లినతర్వాత వాట్లని చదువుతూ మీరుమళ్ళా ఇంటికివచ్చే వరకూ కాలక్షేపం చేస్తాను." అని గట్టిగా అంది.

"అలాగే" అని వూరుకొన్నా.

"మాఆవిడ కుక్కపిల్ల సరదా ఇలాగ తీరిందా!" అని అనుకొని ఆశ్చర్యపడ్డా.

# ప్రేమానుబంధం.

యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి.

శ్రీరామపురం చిన్న అగ్రహారం. చిన్నదైతేనేం! యింటికి యిద్దరు యజమానులు, వీధికి పది కక్షలు గలిగి గ్రామం గొప్పపార్టీలతో తులతూగుతూ చక్కని కాలువగట్టున అలరారుతూవుంది. ఊళ్ళోవున్నవాట్లో నూటికి తొంభైతొమ్మిది నియోగికొంపలే! అందులో కాస్త చెప్పుకోతగ్గ కుటుంబం గుమ్మళ్ళవారిది. ప్రస్తుతం వెంకటేశ్వరభుక్త ఆకుటుంబానికి పెద్దనిచెప్పొచ్చు. భుక్తకు తన తాతలనాటినుండి చేస్తోన్న కరణీకంఅంటూ ఉంది. దానివల్ల అతడేలా లేకన్నా పాలీనా ఎనభై గరిశెలపండే భూవసతి సంపాదించాడు. సిరికి తగ్గాసంపద ఉంటేనేగాని యింటికి శోభలేకన్నా లోటేమీ లేకుండా, భుక్తకొక పుత్రుడుద్భవించాడు. ఆపుత్రరత్నానికి "రమణారావు" అని నామకరణంచేశారు.

కరణంగారి యింటిపొరుగునే నివసిస్తు, సుమారొక పాతిక సంవత్సరాల నుంచీ విశ్వేశ్వరావనే ఆ

సామి మేష్టరీపనిచేస్తూ బోర్డువారిచ్చిన పాతిక రూపాయలుగాక, పైగా ఏవో రెండు పెద్దకుటుంబాల పిల్లలకి ట్యూషను చెప్పుకుంటూ నెలకు పది రూపాయలు తెచ్చుకుంటూ కుటుంబాన్ని బహుకష్టంగా గడుపుకుంటున్నాడు. ఆయనకొకకుమార్తె. ఆమెపేరు కామాక్షి. తల్లిదండ్రులకామె యేకైక పుత్రిక అవడంచేత ఆ బాలికను "కామూ" అని ముద్దుగా పిలిచేవారు. కామాక్షీరమణారావులకు వయసులో మూడేళ్ళు హెచ్చుతగ్గు. రమణునకు పన్నెండేళ్ళు కామాక్షికి తొమ్మిదిన్నీ, యిరువురూ ఒకబళ్ళోనే చదువుకుంటున్నారు. యిరుగూపొరుగిండ్లవడంవల్ల ఆయిరువురూ అనుదినం బడికివెళ్ళేటప్పుడు జట్టాపట్టాలుపట్టుకొని వెళ్ళడం; బడివిడిచి పెట్టగానే గువ్వపిట్టలచందాన ఒకరినొకరు జతవిడువకుండా రావడం కద్దు. అలావాళ్ళిద్దరూ వెళుతూండే సమయంలో ఆవీధి అమ్మలక్కలంతా వాళ్ళనిచూసి "చూడండమ్మా! కరణంగారి అబ్బాయి, విశ్వేశ్వర్రావుగారి అమ్మాయీ ఎంచక్కా చిలకాగోరింకల్లాగ, రతీమన్మథుల్లాగ, సావిత్రీ సత్యవంతుల్లాగ యీడూజోడూ గలిగి ఎలావెడుతున్నారో..." అని ఒకరితోనొకరు చెప్పుకునేవారు. లజ్జాబీజమైన నూనాటనిహృదయాల్తో ప్రాపంచిక కష్టసుఖాలెరుగని బాల్యదశలోనున్న ఆ అమాయక మిత్రద్వయానికి, ఆఅమ్మలక్కలాడుకునే మాటల్లోని అర్థమేమీ తెలీక ఒండొరులు నవ్వుకునేవారు. బళ్ళోంచి రావడంతోనే పలకాపుస్తకాలు ఒకమూల పడేసి, యింటిచెంతనున్న కాలువగట్టుకు పోయి, వూడలు భూమిలోనికి దిగి ఆకుల్లేని మ్రానుల్లాగ కనుపిస్తోన్న మర్రిచెట్టునీడను కూర్చొని ఎరిగీఎరుగని ఊహాలతో ఏవేవో తెలిసీతెలియని కబుర్లు చెప్పుకుంటుండేవారు.

ఇలా వాళ్ళిద్దరిస్నేహం కాలచక్రాన్ని రాసుకుంటూ కొన్నేళ్లు గడచింది. రమణారావు ఆ గ్రామపు బళ్ళోవున్న తరగతులన్నీ ఒకటి తరువాత నొకటి పరీక్షయినాడు. పిల్లవానికి యింగ్లీషు చెప్పిస్తే బాగుంటుందని తల్లిదండ్రులిరువురు యేకగ్రీవంగా నిశ్చయించుకొని, రమణుని అమలాపురం పంపించాడు. అన్యోన్య స్నేహభావంతో మురిసిపోతూన్న ఆమిత్రద్వయాన్ని భగవంతుడిప్పుడు వేరుపరచాడు. రమణారావు విడిదివొంటరిగా వుండడం కామాక్షి కిదే మొదటిసారి. ఆమెకిప్పుడు యేమీ తోచడంలేదు. మునుపటంత శ్రద్ధగా బడికివెళ్ళడం మానివేసింది. రమణుడు అమలాపురంలో చదువుచున్నాడన్న మాటేగాని, అహర్నిశలూ అతని మనస్సంతా కామాక్షిమీదనే వుండేది. ఎప్పుడు బడికి శలవులిస్తే అప్పుడే యింటికి ప్రయాణమయ్యేవాడు—ముఖ్యంగా కాముని చూడాలనే తలంపుతోనే! వచ్చేటప్పుడు ఆమెకు పట్నంనుంచి ఏవైనాకాని తెచ్చియిచ్చేవాడు.

రానురాను వయసు మీరుతున్నకొలదీ, స్నేహమే ప్రేమగా అభివృద్ధి పొందుతూ వచ్చింది. కామాక్షీ రమణారావు లిరువురూ ఏదో ఒక రహస్యస్థలంలో కలసేవారు. ప్రేమమాటలు మాటాడుకునేవారు. ప్రేమామృతాన్ని గ్రోలుతూండేవారు. ఒక్కొక్కప్పుడు రమణుడు, తన బాహులతను కాముమెడ పైనవైచి, తన ప్రేమహృదయాన్ని విశాలనేత్రముల కొనచూపులతో వెళ్ళగక్కుతూ, "కామూ! నీపై నాకదొక విధమగు ప్రేమజనించింది. నిన్ను నేను మనసార ప్రేమించాను. నాహృదయాన్ని నీకర్పించేను.

కనుక ఎప్పటికైనా విన్నే పెళ్ళాడి నీతో హాయిగా జీవయాత్ర గడపాలని వుంది. దీనికి నీయభిప్రాయ మేమిటి?" అని చనువుగా అడిగితే, అదివిని కామ చక్షుద్వయం అంగీకార సూచకంగా మందహాసం చేస్తోండేది.

కాలం ఎప్పుడూ ఒక్కతీరుగా నుండదు. చక్రాన్ని రానుకుంటూ నాలుగు నిండు సంవత్సరాలు దొర్లిపోయినై. కాముకి సంపూర్ణంగా అన్ని అవయవాలు వెదిగాయి. లేవెన్నెలను తరహాసిత వదనుడై కాముడు ఆమెపై విసరుతున్నాడు. ఆమెకు చులాగ్గా పదునాల్గవయేడు ప్రవేశించింది. యీడువచ్చిన పిల్లగుటచేత వివాహ కబుర్లు కానీయడం మొదలుపెట్టి "శుభశ్చ శీఘ్రం" అని చక్కని సంబంధం కుదిర్చి, శారదాబిల్లుకుజడిసి యానాం వెళ్ళనక్కరలేకుండా వున్నవూళ్ళోనే మేళతాళాలతో కాముకు పరిణయం గావించేరు. వివాహమైన కొలదికాలంలోనే ఆమె రజస్వల అయినందున పునస్సంధానం గావించి, కాపురానికి అత్తవారింటికి నెట్టారు.

దినములు గడచినవి మాసములు దొర్లిపోయినై. సంవత్సరములు గిరగిర తిరిగిపోయినాయి రమణుడు అమలాపురంనుండి మదరాసువచ్చి అయిదు సంవత్సరములయింది. అతడు బియ్యే పూర్తిజేశాడు అప్పుడు—అంటే అయిదు సంవత్సరాలక్రిందట అదేవేళప్పుడు తనూ కామూ మాట్లాడుకున్నసంగతులు జ్ఞప్తికి వచ్చినవి. అతని మనోపీఠంలో కామాక్షి స్వరూపాన్ని నిర్మించుకుంటున్నాడు. "అప్పటి ఆనందం—ఆరోజులూ మళ్ళా రావుకదా" అని ఒక్క నిట్టూర్పు విడిచేడు, అప్పుడాసంగతులన్నీ కన్నులకు కట్టినట్లు స్ఫురించింది. వెంటనే అతనికి స్వగ్రామం చేరుకుందామనెడి ఆతృత యెక్కువయింది. అమర్నాడే కాముకు కానుకగా సర్పించుటకు కొన్ని విలువగల వస్తువులుకొని తనపెట్టెలో భద్రపరచుకొని ఎకాయెకిని బయల్దేరాడు. దారిపొడుగునా ఒకటే అదుర్దా! ఒకటే హడావడి! తాను బండి దిగీదిగడంతోనే తన ప్రియురాలు తన్నుచూసి ఎదురొచ్చి స్వాగతమిచ్చి యీవిధంగా మాట్లాడుతుంది, యీవిధంగా ప్రవర్తిస్తుందని ఏమిటేమిటో నూరురకాలుగా గాలిలో మేడలు కడుతున్నాడు. యిల్లు సమీపిస్తూన్నకొలదీ అతని ముఖంలో చిరునవ్వురేఖలు యెక్కువయినవి. బండి దిగీదిగడంతోనె రమణుని చూడాలనెడి కుతూహలంతో ఆరోజల్లా నిరీక్షిస్తోన్న యిరుగుపొరుగు అమ్మలక్కలంతా ఆధునిక నాగరికతలో మునుగుతూన్న అతని వింతమార్పులకు అచ్చరువొందారు, చెన్నపట్నంవెళ్ళి బియ్యే చదువుకొని వచ్చిన కొడుకునిచూచి కామమ్మ చిన్న మెక్టసేలో మునిగిపోయి వొక్కమారు అతని కౌగలించుకొని "రమణు డెంతవాడయ్యేడు" అని ఆనందబాష్పాలు జలజల రాల్చింది. రమణారావు గాలిలో మేడలుకట్టిన రీతిగా కామాక్షివచ్చి అతన్ని ఆహ్వానించలేదు కారణమేమైయుండునా అని పరితపించి పోయాడు. చిన్నచప్పుడయ్యేసరికి కామాక్షే తన్నుసమీపించుటకు వస్తున్నదేమో అని, సావిత్రీనాటకంలో సత్యవంతునివలె నటించడం మొదలుపెట్టేడు. కాని ఎంతకీ ఆమెజాడ కనబడలేదు. పొంగి పొరలుతూవున్న దుఃఖాన్ని దిగమింగి, ఆతృతను పట్టజాలక తల్లిని సమీపిం "అమ్మా! మనయింటిపొరుగునున్న కామాక్షీ, వాళ్ళనాన్నా, వాళ్ళూ బాగావున్నారా?" అంటూ పలుప్రశ్నలు మొదలుపెట్టేడు. ఆమాటవిని కామమ్మ

“ ఇదేమిటాశ్రీనాయనా ! యింకా వాళ్ళు మన యింటిపొరుగునే ఉన్నా రనుకుంటున్నావా ? నీవు చెన్నపట్నం వెళ్ళిన మరుసటిసంవత్సరమే ఆఅమ్మాయికి సంబంధం కుదిర్చి అత్తవారింటికి పంపేరు. యిప్పుడాపిల్ల రాజమండ్రిలో భర్తయొద్దనే యున్నదట. ఆమెభర్త కేదో పెద్దఉద్యోగమేఅని అనుకున్నారు. ” అన్నది. కామాక్షికి పెళ్ళిఅయిపోయినదని విన్నతోడనే రమణుడు నిలువునా నీరైపోయాడు. మొగాన్ని కత్తివేసి నా నెత్తురుచుక్క లేదు. అతనీ మనసు మనసులో లేదు. హృదయం కంపించి పోతూంది. కాము తోటిదే లోకమని తలంచిన ఆశాలత తెగినందునఅతడు ఒక్కసారిగా కూర్చున్నచోట కూలినట్లుఅణగిపోయాడు. కాము అతన్ని మోసగించినందుకు కోపంవచ్చింది. తనతో చిన్ననాటినుండిచేసిన స్నేహాన్ని తాను అపార్థం చేసుకున్నట్టా ? లేక అతన్ని మోసగించినట్టా అనే ఆలోచన తెగనందున, నడిసముద్రంలో నున్న బోటువలె అతని మనసు పరిపరివిధముల ఆందోళనచెందింది. నిజానికి ఆమె అస్వతంత్రురా లనీన్నీ ఆమె తల్లిదండ్రుల యిష్టప్రకారం అట్లాచేసియుంటుందనీన్నీ గ్రహించాడు. కాని అతడు ఏవస్తువుని తనహృదయంలో యిష్టదేవతవలెపూజిస్తున్నాడో, ఏవస్తువుతో తనసంసారసాగరం యీదనెంచాడో, ఆవస్తువిప్పుడు పరులపాలయినందున యిక తనకీ ప్రపంచంలో సౌఖ్యమే లేదనుకున్నాడు. అల్లా అతడు దుఃఖసముద్రంలో మునిగి, కన్నీటి కెరటాలతో తన కళేబరాన్ని తడుపుకుంటూ నిర్జీవప్రతిమవలె పడియున్నాడు.

ఆసాయంత్రి మాతని భోజనం రుచించలేదు. ఎట్లా రుచిస్తుంది ? అతనికి మనస్థిమితం లేనిదే రాత్రి తనగదిలో మంచంమీాద కూర్చొని చేతుల్లాతనపెట్టి తీవ్రంగా ఆలోచిస్తూ తన దుస్థితిగురించి అసహించుకున్నాడు ఎంతసేపాలోచించినా తనదుఃఖ నివారణోపాయ మేమీా కనబడలేదు. లేనిపోని ఊహాలన్నీ అతని మనోవీధిలో విహారించినై. ఎంత కళ్ళుకుట్టుకుందామని ప్రయత్నించినా నిద్ర పట్టడంలేదు. బలవంతాన్ని ఓక్షణం కళ్ళుమూసుకున్నాడు. మరుక్షణాన్నే అతని పరోక్షంలో కామాక్షి ప్రత్యక్షమైనట్టు అతనికి గోచరించింది. “ కామూ ! వచ్చితివా? ” అని పలుకరించేడు. కాని ఆమెపలుకలేదు. అతనిహృదయంలో నుంచి ప్రేమ పొంగిపొరలుతూంది. “ అయ్యో ! ఏల నాతో మాటాడవు నన్ను పూర్తిగా మరచితివా? ఈజన్మలోనిన్ను పరిణయమాడి, ప్రణయ సామ్రాజ్యంలో అతీతమైన ఆనందాన్ని అనుభవించవలెనని అనుకొంటిని. కాని పాడుదైవము మనలను వేరుజేసెను. నీవిప్పుడు పరులసొత్తయితివని తెలుసుకొంటిని అట్టిస్థితిలో నీవిచటికేల రాగలిగితివి ? యింతవరకు నిన్ను చూచుకొని ఎన్నో సుఖసౌధములు నిర్మించుకొంటిని. అట్టి నీవులేని యీాజన్మ నాకు వ్యర్థమే ! నీవింకను యిచటనే యుంటివనెడి ఆశచే యింత త్వరితగతిని నేను పయనమయితిని కాని నాయాశలన్నియు అడియాసలయినవి. కలలోనైననూ నేనిట్టి దుర్భరావస్థకు పాలగుదునని తలంచలేదు. నీకొరకై మద్రాసునుండి కొన్ని విలువైన వస్తువులుకూడ తెచ్చియుంటిని. ఆవస్తువులిప్పు డెవరికి సమర్పించమందువు ? అవన్నియు బూడిదలో పోసిన పన్నీరు కావలసినదేనా? యీాసంగతి నీకు తెలియదు కాబోలు. తెలిసినట్లయిన నీహృదయమెంత ద్రవీభూతమై యుండునో గదా......” అని చటాలున పైకలేచి కళ్లు రెండూ పెద్దవిగావిప్పి చూచేడు. అతనిఎదుట

ఏమియు కనబడలేదు. అదంతా స్వప్నగత వృత్తాంతమని అతనికి విశదమయింది. ఆపవిత్రప్రేమను తలచుకుంటే అతనిగుండె చెక్కలు కావడం మొదలుపెట్టింది. చిట్టచివరకు అతనికొక్కటే ఉపాయం తట్టింది. ఎట్లయినను తనప్రియురాలగు కాముముఖారవింద మొకసారిచూచి తీరవలెనని! ఆమరుసటిదినమే అతడు ఏదోవంక పెట్టుకొని రాజమండ్రి పయనమయ్యేడు.

ఆ రాజమహేంద్రవరములో కామాక్షి ఎక్కడ వుంటుందని వెదకగలడు? రమణుడు పిచ్చెత్తిన వానివలె విసుకూ విరామంలేకుండా పట్టణమంతా గాలించి, చివరకు నిరాశాపూరితుడై ఒక సత్రించేరుకున్నాడు. ఇలాచాలా రోజులు గడచినవి. ఒకరోజున అదృష్టవశాత్తు అతనికొక పూర్వపరిచితుడు కనబడ్డాడు. రమణారావుని చూడడంతోనే, హల్లో! రమణా! యెంతకాలమునకోయ్ నీసందర్శనము" అని చేయి పట్టుకొని యింటికి గొనిపోయి ఆతిథ్యమిచ్చినాడు. అతనితో కొంతసేపు రమణుడు 'హాప్కాలజీ' వేసి తద్వారా కామాక్షి యిల్లు కనుక్కొనగలిగేడు. కాని! అతనికి పరిచితుడు కాముభర్తతో పరిచయమెట్లు కలుగుతుంది? "కామునెట్లాచూడగలనా?" అని ఆలోచిస్తూ ఒకనాడు ఆమెభర్త యింటలేనప్పుడు మెల్లగా వీధి మెట్లెక్కి "వెంకటరావుగారున్నారా?" అని అడిగేడు ఆమాట వినడంతోనే లోపలనుండి, వెంకటరావుగారు ఊళ్ళోలేరు" అని ప్రత్యుత్తరమిచ్చింది. ఆపలుకులతి మధురంగా అతని శ్రవణపుటాలను అమృతం చిలికినట్లయింది. అతడు పెన్నిధిగన్న పేదచందాన ఆనందించాడు. అదే ఆమధురమైన - ఆఅత్యద్భుతమైన కంఠస్వరం అచ్చంగా కామాక్షిదే! అని దృఢనిశ్చయుడయ్యాడు రమణుడు. ఆఅవ్యక్త మధురమైన కంఠనినాదము తన శ్రవణముల సోకినతావుననే అతని దృక్కులు ప్రసరించినవి. అప్పుడామె నడవలో నిలువుటద్దము ఎదుట నిలబడి తలదువ్వుకుంటున్నట్టు గోచరమైంది. పెదవులలో చిరునగవు మొలకలెత్తుతూ, నిండు సంబరం తాండవమాడుచున్న ఆమె ముఖకమలాన్ని అప్రయత్నంగా రమణుడు వీధిలోనుండి తిలకించాడు. ఆమె ముఖారవిందంయొక్క సొగసూ, శరీరలావణ్యం, అవయవసౌష్టవం అత్యాశ్చర్యంతో పరికిస్తూ, మోహాంధకారంచే జ్ఞానశూన్యుడై అచటనేకొంతసేపు పోతవిగ్రహమువలె నిలబడిపోయాడు. ఒక్కక్షణకాలం ప్రపంచము తామరచిపోయాడు. మళ్ళా తెలివివచ్చింది. అతనిహృదయంలో అప్పుడెట్టి ఉద్రేకగిందో ఎవ్వరూహింపగలరు.? పక్కసారామెను గాఢాలింగ[illegible]ని తియ్యటి చుంబన సౌఖ్యం అనుభవించ[illegible]న్నాడు. కాని ఎట్లా? ఆమె యిప్పుడు వెనుకటి కాముకాదు. కేవలం కొత్త కాము, సాహసించుటకు అతని శక్యమా? ఒక్కక్షణమతని కనుకొనలనుండి దుఃఖాశ్రుకణములు బొటబొటమనినేల కారేయి. నిజంగా అట్టి సమయంలో—ఆమె రోషమున నున్న అతడే తన చిరపరిచితుడగు రమణుడని ఆమెకు తెలియపరచినట్లయిన ఆపతివ్రతా శిరోమణియగు, ఆసాధ్వీమణి మనసును తనభర్తయందుండెడి అనురాగమునుండి తప్పించినవాడ నగుదునేమో యనెడి సంశయం కలిగింది అతనిఅంతరాత్మలో అంతనాతడు నిరాశాపూరితమైన నిట్టూర్పువిడిచి, దుఃఖభరితమైన హృదయంతో మారుమాటాడక వెనుకకు మరలిపోయాడు.

ఆరాత్రింతా కామాక్షినే ధ్యానించుకుంటూ

హృదయాన్ని దహించే ఉద్రేకంతో ఏమిటో చెప్పరాని, భరింపలేని బాధతో గడుపుతూ, "కామాక్షీ! నీకంట బడకుండా ఉండాలని, నిన్నెట్లులైనా మరచిపోవలెనని నేను సర్వవిధాల ప్రయత్నించాను. ఎన్నెన్నో ఆలోచనలు చేశాను. చాలా కొట్టుమిట్లాడేను. కాని ఏమిలాభం నీచర్యలు నీమురిపెంపుమాటలూ మరచిపోవుదమన్నను మరపునకు రాకున్నవి. కారణం?-నీయందుండెడి ప్రేమానురాగ శక్తియే! నీవిప్పుడు పరుల సొత్తు ఐతివని నే నెరుగక పోలేదు. అయినను నిన్ను చూడవలెననెడి ధర్మవిరుద్ధ వాంఛయే నన్ను నీచెంతకు ప్రోత్సహించినది. అదేమిచిత్రమో కాని సర్వకాల సర్వావస్థల యందునూ, నీయందే నామనసు లగ్నమై యున్నది. మనసు మర్కటాలాంటి దనిన్నీ దానికి స్థిరత్వం లేదనిన్నీ, దానిని విచ్చలవిడిగా విడిచిపెడితే అచ్చువిడిచిన ఆబోతులాగు, చుక్కానిలేని ఓడలాగు దానిష్టమొచ్చినట్లు అది పోతుందనిన్నీ దానికి కూడా హద్దూఆపూ ఉండాలనిన్నీ నాకు తెలియక పోలేదు. కాని ఏమిచెయ్యను? నామనసు నాస్వాధీనమునుండి తప్పిపోయినది. మనిద్దరి జీవితాలు వెలిగించి, సౌందర్యంతో నింపిన ప్రేమ పాఠాన్ని నేర్పించిన వాణ్ణి నేనేగా? కాలువవొడ్డున మర్రిచెట్టు జ్ఞాపకముందా? ఇప్పుడది తలచుకుంటే అంతసాహసం ఎట్లా చేశానా? అని ఆశ్చర్యమూ, భయంకూడా కలుగుతూంది. నీవులేని యీనాచదువు, యీ వేషమూ అన్నీ విలువలేనివై అడవినగాచిన వెన్నెలవలె పరిణమి...వి. యీ హైన్య జీవితం కంటె చావే చాలమే...న్ని, దానికిగాను ఆత్మహత్య చేసుకోవడమే ...ననిన్నీ నాఅంతరాత్మ నన్ను ప్రోత్సహించిం...ది. కాని దానికికూడా యముడు శిక్షి స్తాడని నామనసు కళవళ పడుతోంది. పోనీ, యీ జన్మలో కాకపోయినా మరుజన్మలోనైనా మనమిద్దరం కలసుకొని యిట్టివియోగం లేకుండా, హాయిగా సంసారజీవితాన్ని గడపగలిగే భాగ్యం లభించగలందులకు ఎన్నోవిధాల భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నా..." అని యేవేవో అతని హృదయ వీధిలో విహరించినై. నిద్రపోతూ, కలవరింతలో యివేమాటలు అన్యాలోచన్లకు అతనిమనసులో చోటేలేదు.

తొలికోడి కూసింది. రమణునకు మెలుకువ వచ్చింది. ఇప్పుడతనికి బాహ్యప్రపంచం విస్మృతలీలారంగం. తాను విద్యావంతుడన్న మాటగాని గొప్ప కుటుంబాలో పుట్టిపెరిగిన వాడనికాని, స్వగ్రామము విడిచి తిరుగుచున్నట్లుగాని అతనికి ఏమియు జ్ఞాపకంలేదు. అతని నాగరికతా విశేషములన్నియూ అడుగంటినవి. పక్కనుండిలేచి, జీవితముమీదనున్న విరక్తిచేత, మనోవ్యాధి ఎక్కువై, ఐహికసుఖములు విడిచి ఆముష్మికమే పరమావధిగా నెంచి ఉన్మత్తునివలె తిరుగుచున్న మహాజ్ఞాని చందాన, మాసిన చింకిగుడ్డలతో దరిద్రదేవత వీధివీధుల తాండవమాడుచున్నదా అన్నట్లు, వెనుక వెంబడించెడి పెంకిపిల్లల చేష్టలకు పాత్రుడగుచూ, కామాక్షీయందున్న మోహాతిశయాన్ని విడువలేక, అంధకార కూపంలో బడి, అష్టకష్టాలకు లోనయి తిరిప మెత్తుకుంటూ దినమున కొకసారియైనను తన ప్రాణసమానురాలగు కాము భిక్షపెట్టడానికి వీధి వసారాలోనికి వచ్చినప్పుడు ఆమె ముఖారవిందాన్ని శూన్యదృక్కులతో చూస్తూ, హృదయాన్ని బద్దలుచేసే దుఃఖాన్ని ఆపుకోలేక దీర్ఘ శ్వాసలు వదలుతూ, కాము చేతిమీదుగా వచ్చిన బియ్యపుగింజలతో పొట్టపోసించుకుంటూ

449

మరుజన్మలోనైనా ఆమెయే తనకు భార్యగా బడయ గలందులకు భగవంతుని ప్రార్థించుకుంటూ బ్రహ్మచారియై, రాజమహేంద్రవరమున అఖండ గౌతమీ సమీపమున తన శేషజీవితాన్ని గడుపుతున్నాడు రమణారావు. కానియింతవరకూ ఆభిక్షువే రమణుడని కామాక్షికి ఎలా తెలుస్తుంది? అనేక సంవత్సరములు ఆలింగనాది సౌఖ్యములను భరించిన చంద్రమతిసహితము, దీనావస్థలోయుండి కాళికా పరితపము చేయుచున్న వీరబాహుడే తనపెనిమిటి అని పోల్చుకో లేనప్పుడు మన కామమాత్రం యీ యున్మాదావస్థలోయున్న భిక్షుని రమణుడని ఎట్లుపోల్చుకొనగలదు ?

ఆహా ! ప్రేమతత్వం, అనిశ్చలప్రేమ వ్యక్తీకరించి ఎట్లా పరిణమించిందో చదువరులే యూహింతురుగాక. యింతకీ కారణం ?—ప్రేమానుబంధమేకదా !

# సినో.

జనస్వామి కోదండరామశాస్త్రిగారు.

## ప్రథమాంకము.

సినో

కాశ్మీరదేశ రాజపుత్రిక. వయస్సు సుమారు పదునైదు సంవత్సరములు. మంచి రూపసి. గుణముల దేవి. కల్మషములేని హృదయముగలది.

క్లారీ

సినో చెలికత్తె. వారిద్దరికీ మంచిస్నేహము కూడ వుంది. క్లారీ నేపాళ రాజపుత్రిక. ఆమెతండ్రిని కాశ్మీరదేశపురాజు యుద్ధములో ఓడించి చంపివేసెను. అప్పటినుంచీ ఆమె కాశ్మీరదేశపు రాజవాసములోనే వుంటోంది. ఆమెవయస్సు సుమారు పదునారేళ్లు.

డేసిన్

సినో ప్రియుడు (ప్రేమించినవాడు) సిసిలీదేశపు రాజకుమారుడు మంచి పరాక్రమవంతుడు

సీనియా

మేంటియాదేశపు రాజు. సమర్థుడేకాని యిసుమంతయైన జ్ఞానము లేనివాడు. కుటిలాలోచనపరుడు. సినోను ఎట్లయిన పెండ్లాడవలెనని దలచినాడు. సినోకు మాత్రము యిష్టములేదు. ఎన్ని రాయభారములు జరిగినను లాభములేనందున సీనియా కాశ్మీరదేశపు రాజుతో యుద్ధముచేయుటకు దండెత్తి వచ్చినాడు. కాశ్మీరదేశపు రాజును చంపి సినోను వశపర్చుకొనుదమని యాతని యూహ.

సినో ప్రాసాదములో ఒకమందిరములోయున్నది. సాయంకాల సమయము. సుమారు అయిదుగంటలవుతుంది. నానాదిక్కుల నుండి శకుంతసంతానములు తమకులాయము లంజేరి తాము దెచ్చిన యాహారమును దమపిల్లలనోటం బెట్టుచు పగలంతయు దమ్ముమెడబాసి చింతించుచున్న యాచిఱుత పక్షులను ఓదార్చుచున్నవో యన కూయసాగెను. మందమారుత వీచికలలో సుగంధము వెదజల్లు బల్లవితపుష్పితలతానికుంజములు డోలాయానముగు చుండెను. వివిధ వినోదగమనము నొనరించుచు మేఘములు గగనతలమున వివిధ విలాస లీల లొలుకు చుండెను. పశ్చిమాబ్ధిని గ్రుంకనున్న భానుని [illegible]ఘువర్ణ[illegible] నకు సినో శరీరము తళతళ మెఱయుచుం[illegible]